# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2016 - 2017
## ప్రథమ భాష - తెలుగు - పేపర్ - II

పార్టు - ఎ & బి

**తరగతి : 10)** **(మార్కులు: 40)** **(సమయం: 2.45 ని॥**

---

**మార్కులు: 30** **పార్టు-ఎ** **(సమయం: 2 గం॥**

విద్యార్థులకు సూచనలు:

1) పార్టు - 'ఎ' ప్రశ్నలకు సమాధాన పత్రంలో జవాబులు రాయాలి.
2) పార్టు - 'బి' ప్రశ్నలకు ప్రశ్నాపత్రములోనే జవాబులు రాసి సమాధాన పత్రానికి జతచేయాలి.
3) మొదటి 15 నిమిషాలు ప్రశ్నాపత్రం చదువుకోవడానికి వినియోగించాలి.
4) ప్రతి ప్రశ్నకు కోరిన విధంగా జవాబు రాయాలి. అంతర్గత ఎంపిక వ్యాసరూప ప్రశ్నలకు మాత్రమే అని గమనించాలి.

* * *

*I. అవగాహన-ప్రతిస్పందన: (12 మార్కులు)*

*1. క్రింది వాక్యాలను, సంఘటన క్రమంలో రాయండి.* *1×4=4*

అ) రాముడు శివధనుస్సు విరవడంతో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.

ఆ) తాటక వధతో దుష్ట సంహారానికి పూనుకున్నాడు రాముడు.

ఇ) యజ్ఞం పూర్తయినాక మిథిలానగరం చేరుకున్నారు రామలక్ష్మణులు.

ఈ) యాగ రక్షణకోసం రామలక్ష్మణులు విశ్వామిత్రుని అనుసరించారు.

*2. ఈ క్రింది పద్యాన్ని చదవండి. ఇచ్చిన ప్రశ్నలకు సమాధానం రాయండి.* *1×4=4*

కమలములు నీట బాసిన
కమలప్తుని రశ్మిసోకి కమలిన భంగిన్
తమ తమ నెలవులు తప్పిన
తమ మిత్రులె శత్రులౌట తథ్యము సుమతీ!

[ Turn Over

*ప్రశ్నలు:*

అ) కమలములు కమిలి పోవడానికి కారణమేమిటి ?

ఆ) మిత్రులు శత్రువులుగా ఎప్పుడౌతారు ?

ఇ) ఈ పద్యంద్వారా నీవేమి గ్రహించావు?

ఈ) ఈ పద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

**3. *క్రింది పేరా చదవండి. క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి.*** ***4×½=2***

అన్ని మార్పులూ మంచికే అని బల్లగుద్ది చెప్పలేం. వెల్లువలా వస్తున్న ఒక సంస్కృతి ప్రభావానికి లోనైగాని, పాలకుల ప్రభావానికి లోనైగాని సమాజంలో కొన్ని మార్పులు జరుగుతుంటాయి. పరాయి సంస్కృతీ సంప్రదాయాలను గుడ్డిగా అనుసరించడం వల్ల వచ్చే నష్టాలు చాపకింద నీరు లాంటివి. కొంప మునిగిన తర్వాతగానీ వాటి వల్ల వచ్చే నష్టాలు కంటికి కనిపించవు. అందువల్ల చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్నట్లు కాకుండా కొన్ని విషయాల్లో ముందే మేల్కొనే ప్రయత్నం చేద్దాం!

*ప్రశ్నలు:*

అ) ఇందులో చాపకింద నీరు అని దేన్ని ఉద్దేశించి చెప్పడమైంది ?

ఆ) ఈ పేరాలో నీకు తెలిసిన సామెత ఉంటే తెల్పండి ?

ఇ) సమాజంలో వచ్చే మార్పులకు ప్రధానకారణమేమి ?

ఈ) ఈ పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

**4. *క్రింది 'వార్త'ను చదివి, ప్రశ్నలకు జవాబులు రాయండి.*** ***4×½=2***

గిరిజన గ్రామాల్లో సురక్షిత నీరు లేక పోవడంతో పాటు మురుగునీటి సమస్య కూడా తలెత్తుతోంది. దీంతో గిరిజనులు అనునిత్యం వ్యాధుల బారిన పడుతున్నారు. జ్వరం, జలుబు, తలనొప్పి, డయేరియా వ్యాధులతో బాధపడుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇచ్చే మందులతో జబ్బులు నయంకాకపోగా ప్రైవేటు వైద్యులను ఆశ్రయించాల్సి వస్తోందని దీంతో ఆర్థికంగా చితికి పోతున్నామని పలువురు గిరిజనులు వాపోతున్నారు.

*ప్రశ్నలు:*

అ) గిరిజనులు వ్యాధులబారిన పడడానికి కారణమేమిటి ?

ఆ) గిరిజనులను పట్టి పీడించే జబ్బులేవి ?

ఇ) ప్రైవేటు వైద్యులను ఆశ్రయించడం ద్వారా గిరిజనులేమౌతున్నారు ?

ఈ) పై వార్త ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

[ Contd. ... 3rd

**II. వ్యక్తీకరణ-సృజనాత్మకత: (18 మార్కులు)**

**అ) క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** **2×2=4**

5. 'దశరథుని' పాత్ర స్వభావాన్ని వివరించండి.
6. 'భరతుడు దుర్బుద్ధితో ససైన్యంగా వస్తున్నాడు' అని పలికిన లక్ష్మణుడి మాటలను బట్టి మీరేం గ్రహించారు.

**ఆ) క్రింది ప్రశ్నకు పది, పన్నెండు వాక్యాల్లో జవాబు రాయండి.** **1×4=4**

7. రామాయణం ఆచరణ ప్రధాన గ్రంథం-దీన్ని పారాయణం చేయడం వల్ల సమాజంలో సుఖశాంతులు వర్ధిల్లుతాయి-దీన్ని మీరెలా సమర్థిస్తారు ?

*(లేదా)*

విశ్వామిత్రుడు అయోధ్యకు రావడం-రామాయణంలో ప్రధానఘట్టంగా అభివర్ణిస్తూ రాయండి.

**ఇ) క్రింది వాటిలో రెండు ప్రశ్నలకు పది వాక్యాలకు తగ్గకుండా సమాధానాలు రాయండి.** **2×5=10**

8. ఈ ప్రకృతి సుందర దృశ్యాలకు కాణాచి, ప్రకృతిని ప్రేమించడం, ఆరాధించడం, అందాలను ఆస్వాదించడం మనవంతు. అలాంటి ఈ ప్రకృతిలో మీకు నచ్చిన దృశ్యాన్ని మీదైన పద్ధతిలో వర్ణిస్తూ మిత్రునికి లేఖ రాయండి.

*(లేదా)*

'పచ్చని చెట్లే-ప్రగతికి మెట్లు' ఈ అంశంపై వ్యాసాన్ని రాయండి.

9. మీ పాఠశాలలో ఉండే సౌకర్యాలు, బోధన, ఇతర ప్రత్యేకతలు తెల్పుతూ, పాఠశాలలో పిల్లలను చేర్పించమని కోరుతూ, కరపత్రం తయారుచేయండి.

*(లేదా)*

ధన్యుడు పాఠ్యభాగ ఆధారంగా చూడా కర్ణునికి, వీణాకర్ణునికి మధ్య జరిగిన మాటలను సంభాషణా రూపంలో రాయండి.

వీణాకర్ణుడు: చూడాకర్ణుడా! ఏమది మీదు చూచి నేల కఱ్ఱతో దట్టుచున్నావు.

చూడాకర్ణుడు: ఒక ఎలుక ప్రతి దినము .......................

# 32 (A)

# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2016 - 2017

## ప్రథమ భాష - తెలుగు - పేపర్ - II

### పార్టు - బి

**తరగతి : 10)** **(మార్కులు: 10)** **(సమయం : 30 ని॥**

| విద్యా ప్రమాణాలు | అవగాహన-ప్రతిస్పందన | వ్యక్తీకరణ-సృజనాత్మకత | భాషాంశాలు | మొత్తం | గ్రేడు |
|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1 నుండి 4 = 4 | 5 నుండి 9 = 5 | 20 | | |
| కేటాయించిన మార్కులు | 12 | 18 | 10 | 40 | |
| పొందిన మార్కులు | | | | | |

**విద్యార్థి పేరు:.................................... సెక్షన్:........................ రోల్ నం.: ....................................**

*విద్యార్థులకు సూచనలు:*

*1) ఇచ్చిన ప్రశ్నలకు తగిన జవాబులను బ్రాకెట్లలో గుర్తించండి.*

*2) పార్టు-'బి' కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నాపత్రంలోనే రాసి పార్టు-ఎ సమాధాన పత్రానికి జతచేసి ఇవ్వవలెను.*

* * *

*III. భాషాంశాలు: (పదజాలం-వ్యాకరణం) (10 మార్కులు)* **20×½ =10**

*ఈ క్రింది ప్రశ్నలలో సరైన సమాధానాన్ని ఎన్నుకొని బ్రాకెట్లలో రాయండి.*

1. 'నీ యెడ దొసంగు ల్లేమి భావించితిన్' ( )

   *(ఆధునిక వచన వాక్యాన్ని గుర్తించండి)*

   1) నీ యెడ దొసగులు లేమి భావించెదను
   2) నీ యందు దోషములేదని భాగించాను
   3) నీ వలన దోషాలు లేవని భావించాను
   4) నీకే దోషమూ అంటదని భావించితిని

2. 'జీవనార్థము మిక్కిలి యూయాసంపాటు సయితము వ్యర్థము' ( )

   *(ఆధునిక వచనాన్ని గుర్తించండి)*

   1) జీవించుటకు ఇంత కష్టము పడటం అవసరమా ?
   2) జీవించడానికి మిక్కిలి ఆయాసపడటం దండగ.
   3) జీవించడానికి ఇన్ని కష్టాలు పడడం దండగకాదు.
   4) తినడం కోసమే బ్రతకటం వ్యర్థము

[ Turn Over

3. ప్రభుత్వం బడిపిల్లలకు అనేక సౌకర్యాలను కల్పిస్తుంది ( )

*(కర్మణి వాక్యం గుర్తించండి)*

1) ప్రభుత్వమే అనేక సౌకర్యాలు బడిపిల్లలకు కల్పిస్తుంది

2) అనేక సౌకర్యాలు బడిపిల్లలకు ప్రభుత్వం చేత కల్పించబడుతున్నాయి

3) బడిపిల్లలకు ప్రభుత్వం అనేక సౌకర్యాల్ని కల్పిస్తుంది

4) బడిపిల్లలచేత ప్రభుత్వం సౌకర్యాలు కల్పిస్తుంది

4. ముగ్గురు రచయిత్రులచే 'పీఠిక' వ్రాయబడింది. ( )

*(కర్తరీ వాక్యాన్ని గుర్తించండి)*

1) ముగ్గురు రచయిత్రులూ పీఠిక రాయలేదు.

2) పీఠిక ముగ్గురు రచయిత్రులచే రాయబడింది

3) పీఠికను ముగ్గురు రచయిత్రులు వ్రాశారు

4) పీఠిక ముగ్గురు రచయిత్రులు రాసేశారు

5. ప్రొద్దస్తమానమూ పనిచేశావనీ, పడుకోకూడదా! అనన్నాడు మామయ్య ( )

*(ప్రత్యక్ష కథనాన్ని గుర్తించండి)*

1) "ప్రొద్దస్తమానమూ పనిచేశావు. పడుకోకూడదా!" అని అన్నాడు మామయ్య.

2) పొద్దస్తమానము పనిచేశావే, పడుకో అన్నాడు మామమ్య

3) మామయ్య అన్నాడు పొద్దస్తమానము పనిచేశావు పడుకో అని

4) రోజంతా పని చేశావు వెళ్ళి పడుకో! అన్నాడు మామయ్య

6. "మీరందరూ తెలివైన విద్యార్థులే! బాగా చదవండి." అని అన్నారు డి.ఇ.ఓగారు( )

*(పరోక్ష కథనం గుర్తించండి)*

1) మీరంతా బాగా చదివితే తెలివైనోళ్ళనని డి.ఇ.ఓ అన్నారు

2) తామంతా బాగా చదివినప్పుడు తెలివైనోళ్ళు అని డి.ఇ.ఓ అన్నారు

3) తామందరమూ తెలివైన విద్యార్థులమేననీ, బాగా చదవాలనీ డి.ఇ.ఓగారన్నారు

4) మీరందరూ తెలివైన విద్యార్థులేనని, బాగా చదవండని అన్నారు డి.ఇ.ఓ.గారు

[ Contd. ... 3rd

7. 'మేమంతా బాగా చదువుతున్నాం' *(వ్యతిరేక వాక్యాన్ని గుర్తించండి)* ( )

1) మేము బాగానే చదుతుతున్నాం

2) మేము బాగా చదవం

3) మేమంతా బాగా చదువులు లేవు

4) మేమంతా బాగా చదవటం లేదు

8. కృష్ణాగోదావరులు, మన నదులు *(ఏ వాక్యమో గుర్తించండి)* ( )

1) సంశ్లిష్ట వాక్యం 2) సంయుక్త వాక్యం

3) సామాన్య వాక్యం 4) కర్తరీ వాక్యం

9. అమ్మ బుజ్జగించి, అన్నం పెట్టింది *(ఏ వాక్యమో గుర్తించండి)* ( )

1) సంయుక్త వాక్యం 2) సంశ్లిష్ట వాక్యం

3) ప్రశ్నార్థక వాక్యం4) విధ్యర్థక వాక్యం

10. ఆహా! ఏమి సౌందర్యము *(ఏ వాక్యమో గుర్తించండి)* ( )

1) అనుమత్యర్థకం 2) నిషేధార్థకం

3) ప్రశ్నార్థకం 4) ఆశ్చర్యార్థకం

11. అస్తమానమూ టీవీ చూడొద్దు *(ఏ వాక్యమో గుర్తించండి)* ( )

1) సంభావనార్థకం 2) చేదర్థకం

3) సామర్థ్యార్థకం 4) నిషేధార్థకం

12. రాజేష్ అనర్గళంగా ఇంగ్లీష్‌లో మాట్లాడగలదు

*(ఏ వాక్యమో గుర్తించండి)* ( )

1) సంభావనార్థకం 2) సామర్థ్యార్థకం

3) చేదర్థకం 4) భావార్థకం

13. పి.వి.సింధు రియో వెళ్ళి ఒలంపిక్స్‌లో పాల్గొంది.

*(ఏవాక్యమో గుర్తించండి)* ( )

1) క్త్వార్థకం 2) చేదర్థకం

3) భావార్థకం 4) తుమున్నర్థకం

14. నిండు నూతేళ్ళు చల్లగా జీవించు *(ఏ వాక్యమో గుర్తించండి)* ( )

1) ప్రశ్నార్థకం 2) ఆశ్చర్యార్థకం

3) ఆశీర్వాదర్థకం 4) భావార్థకం

**ఈ క్రింది జాతీయాలను ఏ సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి.**

15. గుండెలు బరువెక్కు

16. ఉన్నదంతా ఊడ్చుకుపోవడం

17. పురిటిలోనే సంధికొట్టడం

**క్రింది పదాలతో వాక్య ప్రయోగం చేయండి.**

18. అడుగున పడిపోవు

19. అజరామరం

20. రూపుదిద్దుకొను